విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 09 మార్చి 2024 8పేజీలు

మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు : టీటీడీ చైర్మెన్

విశాలాంధ్ర - తిరుపతి : మహిళలు అన్ని రంగాల్లో అధ్బుతంగా రాణిస్తు దేశం అభివృద్ధి వైపుకు తీసుకెల్లడంలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతి శ్రీపద్మావతి మహిళా యూని వర్సిటీ, ఉప్పరపల్లెకు వెల్లె రహదారి కార్నర్లో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రంగాల్లో రాణిస్తున్న ఎనిమిది మహిళా విగ్రహాలని, ప్రీ లెఫ్ట్ ను టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్లు

2లో

ముక్కంటి ఆలయానికి

మళ్లీ ధర్మకర్తల మండలి

- 12మంది పాత వారే కొనసాగింపు
- నలుగురు కొత్తవారికి చోటు
- 9మంది ప్రత్యేక ఆహ్వానితులు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి మళ్లీ ధర్మకర్తల మండలిని నియమిస్తూ రాష్ట్ర దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలిలో 16మంది సభ్యులకు స్థానం కల్పించారు. ఇందులో గత మండలిలో ఉన్న వారే 12మంది ఉండటం విశేషం. నలుగు రికి మాత్రమే కొత్తవారికి స్థానం కల్పించారు. మండలి సభ్యులతో పాటు తొమ్మిది మంది ప్రత్యేక ఆహ్వానితులను నియవి ంచారు. ఈ ధర్మకర్తల మండలి పదవీకాలం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఏడాది పాటు ఉండనుంది. గత ధర్మకర్తల మండలి పదవీ కాలం గత నెల 29వ తేదీ నాటికి ముగియడంతో మళ్లీ మండలి ఏర్పాటు చేశారు. ఈ ధర్మకర్తల మండలిలో అంజూరు తారక శ్రీనివాసులు, జల్లి క్రిష్ణయ్య, ఎన్.జయశ్యామ్, కొండూరు కృష్ణకు మార్, సి.ప్రకాశం పంతులు, పసల సుమతి, దాసరి జయమ్మ, ఎస్.లక్ష్మి, ఎం.రమాప్రభ, వి.చెంచులత, కొండూ రు సునీత, జె.భారతి, పెద్దిరెడ్డి మల్లి ఖార్జున రెడ్డి, వి.సుబ్బరామగుప్త, ఆలంపాటి

2లో

వైభవం... శివోత్సవం

ఎటు చూసినా శివ నామస్మరణే - వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'హర హర మహదేవా... శంభో శంకరా' అంటూ శివనామస్మరణలు... స్వర్ణాభరణాలతో దేదీప్యమానమై వెలుగుతున్న శివపార్వ తులను చూసి తరించి పోయే భక్తజనం... స్వర్ణముఖినదిలో పుణ్యస్నానాలు... పితృదేవతలకు తర్పణం సమర్పించే భక్తులు... శంఖం పూరించే జంగం దేవరలు... ఇలా ఎటు చూసినా భక్త జన సందోహమే. మహాశివరాత్రి సందర్భ ంగా సద్యోముక్తి క్షేత్రం శివనామ స్మరణతో మార్మోగింది.శ్రీకాహస్తీశ్వర ఆయ లంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం వాయులింగే శ్వరుడు నిత్యాభిషేక మూర్తియై భక్తులకు దర్శనమిచ్చారు. పండుగ వేళ స్వామి వారికి ఉదయం ప్రథమ, ద్వితీయ కాలాభిషేకాలతో పాటు ఉచ్చికాలాభిషేకం, సాయం త్రం ప్రదోష కాలాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా స్వామివారికి నవాభిషేకాలు చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకుని వేకువ జామున 2గంటలకే మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య ఆలయ అర్చకులు పవిత్ర మంత్రోచ్ఛరణలు చేస్తూ స్వామివారిని మేల్కొలి పారు. ఆ తరువాత గోపూజ నిర్వహించారు. పవిత్ర స్నానం చేసిన గోవు స్వామి, అమ్మవార్లను దర్శిం చుకుంది. ఆ తరువాత సర్వదర్శనానికి అనుమతిం చారు. ఉదయం 5గంటల నుంచి 10.30గంటల మధ్య స్వామి, అమ్మవార్లకు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. రుద్రాభిషేకంతో పాటు క్షీరాభిషేకం, పచ్చకర్పూర అభిషేకం, పంచామృత అభిషేకం ఒకదాని వెంట ఒకటి స్వామివారికి వరుసగా చేశారు. ఈ అభిషేకాలతో స్వామి వారు తన భక్తులకు నిత్యాభిషేక మూర్తిగా తన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి కూడా వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు.

2లో

ఎండమావిగా

ప్రభుత్వ వైద్యశాల

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని పేద ప్రజలకు వైద్య సేవలు ఎండమావిగా తయారయ్యాయని మండలంలోని ప్రజలు విమర్శిస్తున్నారు. మండల పరిధిలోని 24 పంచాయతీలు 52 గ్రామాలు కు గాను వైద్య సేవలు అందించేందుకు మండల కేంద్రమైన బాలాయపల్లి లో ఏర్పాటు చేసి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు నామమాత్రం అందుతున్నాయని మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 24 పంచాయతీలకు గాను సుమారు 40 వేల మంది ప్రజలు ఉన్నారు. మండలంలోని జబ్బు చేసిన ప్రజలు మండల కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకునేందుకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి

2లో

మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి) భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ భారతి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ మహిళలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అవకాశాలు కల్పించడం ద్వారా అన్ని రంగాల్లో ముందుంటారని, మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అనేక పథకాల ద్వారా మహిళలకు అన్ని విధాల అండగా నిలిచారని భూమన తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న 8 మహిళామణుల విగ్రహాలని ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. 80 లక్షల వ్యయంతో మహిళా విగ్రహాలను, ఫ్రీ లెఫ్ట్ పనులను చేపట్టడం జరిగిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి శాలువలు తెప్పించి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, వీసి భారతి, రిజిస్ట్రార్ రజని, వైసిపి నాయకురాలు గీతా యాదవ్ కు శాలువలు కప్పి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ మహేష్, నాయకులు డిష్ చంద్ర, తిమ్మారెడ్డి, మబ్బు నాథముని రెడ్డి, పడమటి కుమార్, మాకం చంద్ర, రెడ్డిరాణి, అమరనాథ్ రెడ్డి, అమోస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవం శివోత్సవం

(మొదటి పేజీ తరువాయి) ఎటు చూసినా శివనామస్మరణేమహాశివరాత్రి పర్వదినాన శ్రీకాళహస్తీశ్వర ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. వేకువ జామున 2గంటలకే భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం కోసం బారులు తీరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక దర్శనం కోసం టికెట్లు కొనుగోలు చేసిన వారికి ఈ ఏడాది కొత్తగా తిరుమంజన(మూడవ) గోపురం మార్గం నుంచి అనుమతించారు. ప్రముఖులకు మాత్రం దక్షిణ (నాలుగవ) గోపురం నుంచి ప్రవేశం కల్పించారు. మహాలఘు దర్శనం ఏర్పాటు చేయడం వలన వీలైనంత త్వరగా భక్తులు దర్శనం చేసుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం భక్తులను బయటకు పంపడానికి మృత్యుంజయస్వామి వెనుక వైపు నుంచి ఆలయం పై భాగాన దారి ఏర్పాటు చేసి భక్తకన్నప్ప కొండకు వెళ్లే మార్గంలో దిగే విధంగా చేశారు. ఈ కారణంగా దర్శనం చేసుకున్న భక్తులందరూ నాలుగ గేటు సమీపంలో గల దుకాణ సముదాయాల వైపు నుంచి బయటకు రావాల్సి వచ్చింది. కాగా దర్శనం చేసుకున్న భక్తులు వీలైనంత వరకు మహాద్వారం వైపు రాకుండా చర్యలు తీసుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శనం చేసుకునే సమయంలో భక్తులు 'ఓం నమఃశివాయ... హరహర మహదేవా శంభోశంకరా' అంటూ పరమేశ్వరుని స్మరించుకున్నారు. **అంతా గందరగోళం:** మహాశివరాత్రి పర్వదినాన ముక్కంటి ఆలయంలో సమన్వలోపం కారణంగా అంతా గందరగోళం నెలకొంది. పోలీసులు, ఆలయ ఉద్యోగులు ఎవరికి తోచినట్లు వారు నడుచుకున్నారు. తమకు అనుకూల మైన వారికి అడ్డదారుల్లో దర్శనాలకు అనుమతించడంతో సామాన్య భక్తులు బాగా ఇబ్బందులు పడ్డారు. దర్శనం కోసం గంటల కొద్దీ క్యూలైన్లలో పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఎవరికి వీడితే వారికి డ్యూటీ పాసులు ఇచ్చేశారు. ఆలయ ఉద్యోగులు కంటే బయట వారిదే పెత్తనం ఎక్కువైంది. వీరిని నియంత్రించడానికి పోలీసులు అనేక అగచాట్లు పడాల్సి వచ్చింది. ఆలయం తో సంబంధం లేని వారికి డ్యూటీ పాసులు ఇవ్వడం విమర్శలకు తావిచ్చింది.అయిన వారికి మాత్రమే అంతరాలయ దర్శనంమహాశివరాత్రి సందర్భంగా ముక్కంటి ఆలయంలో రాజకీయ పార్టీల నేతలు నిబంధనలు తుంగలో తొక్కారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మహా లఘు దర్శనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే కొంతమంది రాజకీయ నేతలు ఈ నిబంధన ఉల్లంఘించి... తమ బంధుగణాన్ని, అనుచరులను అంతరాలయ దర్శనానికి తీసుకెళ్లారు. ఇలా పలు పర్యాయాలు చేయడంతో సామాన్య భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నేతలు అంతరాలయ దర్శనానికి వెళుతున్నప్పటికీ... ఆలయ అధికారులు అడ్డుకోలేక ప్రేక్షక పాత్ర వహించారు.పోలీసుల ఓవర్ యాక్షన్ మహాశివరాత్రి రోజున ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా పోలీసులు ఓవర్ యాక్షన్ చేశారు. శ్రీకాళహస్తి 1వ పట్టణంలో ఇటీవల బాధ్యతలు తీసుకున్న ఓ అధికారి ప్రవర్తన విమర్శలకు దారితీసింది. పోలీసులు వీఐపీల సేవలో తరిస్తూ సామాన్య భక్తులను బాగా ఇబ్బంది పెట్టారు. ట్రాఫిక్ పోలీసుల తీరు పై కూడా విమర్శలు వెల్లువెత్తాయి. మహాశివరాత్రి రోజున సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని కలెక్టరు డాక్టర్ లక్ష్మీశ, కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు సమీక్ష సమావేశాల్లో చెప్పారు. అయితే ఆచరణకు వచ్చే సరికి సామాన్య భక్తులను వదలి... వీఐపీల సేవలో తరించారు. పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవరించడంపై భక్తులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ఆలయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులను సైతం పోలీసులు నాలుగవ ద్వారంలో అనుమతించ లేదు. శుక బ్రహ్మాశ్రమం, వేదం ప్రాంతాలకు వెళ్లే వారిని జలవినాయక స్వామి వద్ద ఆపేయడంతో వారు అనేక ఇబ్బందులు పడ్డారు.ఆలయ ప్రాంగణ ంలో దుకాణాలు బంద్మహాశివరాత్రి పర్వదినాన ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది నాలుగవ ద్వారం, సుపథ మండపం వద్ద ఉన్న దుకాణాలను పోలీసులు మూయించారు. దీంతో వ్యాపా రులు లబోదిబోమన్నారు. పండుగ రోజున వ్యాపారం చేసుకుందాం అనుకుంటే పోలీసులు, ఆలయ అధికారులు కలిసి తమ కడుపు కొట్టారని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు సేవలుముక్కంటి ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనం సందర్భంగా క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లు వంటివి అందజేశారు. అడ్డదారుల్లో వచ్చిన భక్తుల వలన మహాద్వారం వద్ద కొద్దిగా ఇబ్బందులు ఎదురయ్యాయి. స్వామి, అమ్మవార్ల గర్భాలయాల్లో నేతి దీపాలు వెలిగించడం వలన మూల విరాట్లు బాగా కనిపించాయి. దీపాల వెలుగులో స్వామి, అమ్మవార్ల మూల విరాట్లను దర్శించుకుని భక్తులు పరవశించి పోయారు. **ఇంద్ర విమానంపై శివయ్య వైభవం:** మహాశివరాత్రి పర్వదినాన శుక్రవారం ఉదయం గంగాభవానీ సమేత శ్రీకాళ హస్తీశ్వర స్వామి ఇంద్రవిమానంపైనా... ఆయన దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు చప్పరం పైనా ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అంతకు ముునుపు గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని అలంకార మండపంలో దివ్యాభరణాలతో విశేషంగా అలంకరించారు. ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారిని ఇంద్ర విమానం, అమ్మవారిని చప్పరంపై అధిష్ఠించి... మంగళ వాయి ద్యాలు, మేళ తాళాల మధ్య పురవిహారానికి తీసుకువచ్చారు. మూషిక వాహనంపై వినాయకుడు, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప చప్పరాలపై వీరిని అనుసరించారు. స్వర్ణకాంతులతో ధగధగ వెలిగి పోతూ పురవిహారం చేస్తున్న శివ,పార్వతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక ఊరేగింపులో మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రదర్శించే వివిధ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రేపు రథోత్సవం... తెప్పోత్సవం: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 7వ రోజైన శనివారం రథోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 10.30గం టలకు రథోత్సవం ప్రారంభం కానుంది. గంగా భవానీ సమేత శ్రీకాళహస్తీశ్వ రస్వామి ఒక రథంపైనా... జ్ఞానప్రసూనాంబ అమ్మవారు మరో రథంపైనా ఊరేగనున్నారు. ఇక రథోత్సవం పురస్కరించుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక రాత్రి నారద పుష్కరిణిలో శివ, పార్వతులు తెప్పలపై ఊరేగనున్నారు. ఇందుకోసం నారద పుష్కరిణిని సుందరంగా తీర్చిదిద్దారు.

మళ్లీ ధర్మకర్తల మండలి

(మొదటి పేజీ తరువాయి) శ్రీనివాసులు, ఎక్స్ అఫిసియో సభ్యులుగా ఎస్ఎంఎ శ్రీకాళ హస్తీశ్వర గురుకుల్ ను నియమించారు. సభ్యులందరూ కలిసి మండలి ఛైర్మన్‌గా అంజూరు తారక శ్రీనివాసులను ఎన్నుకో నున్నారు. కాగా గత ధర్మకర్తల మండలిలో సభ్యులుగా ఉన్న సాధన మునస్వామి, ఎన్.మునిలక్ష్మి, కేసరి చిన్న సుబ్బారెడ్డి, ఎం.మహీధర్ రెడ్డిని తప్పించారు. వీరి స్థానంలో కొత్తగా కొండు గారి కృష్ణకుమార్, జె.భారతి, పి.సుబ్బరామగుప్త, ఆలంపాటి శ్రీనివాసులుకు స్థానం కల్పించారు. ఇక ధర్మకర్తల మండలితో పాటు చింతామణి పవన్ కుమార్ (పాండు), ఎన్.సుబ్రహ్మణ్యం, కె.శోభ, వి.నీల, పుట్టు లీలావతి, కె.మీనాక్షి, ఎస్.పవన్ కుమార్,. కంఠా ఉదయ కుమార్ అనే తొమ్మిది మందిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు.

ప్రభుత్వ వైద్యశాల

(మొదటి పేజీ తరువాయి) వెతుకుతుంటారు. అయితే వారికి వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు అలసత్వం వహిస్తున్నారని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఆరోగ్యమే తమ లక్ష్యం అంటూ పలు నిరంతరం సభలు సమావేశాలు పెట్టి ప్రతి ఒక్కరు ఉచిత వైద్యం చేయించుకోవాలని వైద్య సేవలలో మార్పులు తీసుకొచ్చామని ముఖ్యమంత్రి దగ్గర నుండి స్థానిక ప్రజాప్రతినిధుల వరకు చెప్తుంటారు. అయితే ఆచరణలో మాత్రం అమలు కాకపోవడంతో రోగుల బాధలు వర్ణనాతీతంగా మారాయి కాలం చెల్లిన మందులతో ఇక్కట్లు పేద ప్రజలు తమ ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు అయితే వైద్యాధికారుల నిర్లక్ష్యమో, సిబ్బంది అలసత్వమో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాలం చెల్లిన మందులు ఇవ్వడం ఆనవాయితీగా మారిందని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన మందులు మింగడంతో పలువురు అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురయ్యాయని తెలుస్తుంది. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు వ్యక్తం చేస్తున్నారు.24 గంటలు ఆస్పత్రి 6 గంటలు అయింది గత మూడు సంవత్సరాల వరకు స్థానిక ప్రభుత్వాసుపత్రి 24 గంటలు పని చేస్తూ రాత్రి సమయంలో కూడా ఒక్క నర్స్, వాచ్ మెన్ ఉండి వైద్యం చేసేవాళ్ళు. అయితే ఇప్పుడు ఇప్పుడు ఉదయం 10నుండి సాయంత్రం 4వరకే పరిమితమైంది. దీంతో మండలం లోని ప్రజలు ఏదైనా రాత్రి సమయంలో ఆపద సంభవిస్తే సుమారు 25కిలోమీటర్లు పైబడే ఉన్నట్టువంటి గూడూరు, వెంకటగిరి, పట్టణాలకు వైద్యం కోసం పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది అపరిశుభ్ర వాతావరణంలో ఆసుపత్రి బాలాయపల్లి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అపరిశుభ్ర వాతావరణం నెలకొందని పలువురు రోగులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సమావేశంలో ఆయా గ్రామాల్లో వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకుడు, ఏఎన్ఎమ్ లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెబుతూ ఉంటారు. మరి నిత్యం వందల మంది వచ్చే ఆరోగ్య కేంద్రంలో అపరిశుభ్రంగా ఉన్న పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. ఆస్పత్రి చుట్టూ ముళ్ళ చెట్లు పిచ్చి మొక్కలు విరివిగా ఉండటంతో సర్పాలకు నిలయంగా మారిందని, అదేవిధంగా ఆసుపత్రిలో ఆయా గదుల్లో అట్టపెట్టెలతో నిండి డంపింగ్ యార్డ్ ల తయారయ్యిందని పలువురు రోగులు చెప్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రోగులకు సక్రమంగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

ఆరని శ్రీనివాసులు అవకాశవాది

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు అవకాశవాదని పలువురు కార్పొరేటర్లు వైసీపీ నేతలు ఆరోపించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రెండు పర్యాయాలు వరుసగా చిత్తూరు వైసీపీ టికెట్ ఇచ్చి శ్రీనివాసులను ఎమ్మెల్యేగా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి నాకు ఎలాంటి సహాయం చేయలేదని ఎమ్మెల్యే ఆరోపించడంలో అర్థం లేదన్నారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో ప్రతి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే మరిచా రని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో పార్టీలను మారే నైజం ఆయనకే దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా చిత్తూరు పరిసర ప్రాంతాల్లో వందలాది ఎకరాలను ఎమ్మెల్యే ఆక్రమించు కున్నట్లు ఆరోపించారు. పార్టీని సొంత వ్యాపారాలకు వినియోగిం చుకొని నేడు ఆ పార్టీపై నిందలు వేయడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. జనసేన పార్టీలో చిత్తూరు చెందిన వైసీపీ నేతలు ఎవరు చేయలేదని కేవలం ఎమ్మెల్యే బంధు వర్గమే చేరిందన్నారు. వైసీపీ అభ్యర్థి విజయ నంద రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణ చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్ అంతా విజయానందరెడ్డిని బలపరుస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నగర మేయర్ అముద, వైసిపి నేతలు రాజేష్, కుమార్ రాహుల్ రెడ్డి, జ్ఞాన జగదీష్, గాయత్రి దేవి, వైసీపీ కార్పొరేటర్లు నేతలు పాల్గొన్నారు.

మీడియా పై కేసులు కరెక్ట్ కాదు: మాజీ మంత్రి

విశాలాంధ్ర - వి.కోట : మీడియా పై కేసులు కరెక్ట్ కాదని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఇటీవల వి. కోట మండల కేంద్రంలో జరిగిన పుష్ప పల్లకి సందర్భంగా కవరేజ్ కు వెళు తున్న మీడియా అక్కడ బందోబస్తు లో ఉన్న పోలీసు సబ్ ఇన్ స్పెక్టర్ కు మధ్య జరిగిన చిన్నపాటి సంఘటన లో స్థానిక తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జ్ చంగప్ప కలగజేసుకుని ప్రశ్నించడంతో చంగప్ప ను కొట్టడమే కాకుండా చంగప్ప తో పాటు నలుగురు విలేకరుల పైనా 353 కేసు కేసు రిజిస్టర్ చేయడం జరగడం పై స్పందించిన ఆయన శుక్రవారం పలమనేరు లో మీడియా తో మాట్లా డుతూ కేసులు ఉప సంహరించు కోవాలని పోలీసులు శాఖను కోరారు.

రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని కందూరు గ్రామ పంచా యతీలో జగనన్న కాలనిలో ఇల్లు పొందిన లబ్ధిదారులకు గతకొద్ది రోజుల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారి వారి పరిధిలో ఇంటి పెట్టాలను రిజిస్ట్రే షన్‌ను అధికారులు చేయించారు. అలాంటి లబ్ధిదారుల కు శుక్రవారం కందూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ మసూద్ ఆధ్వర్యంలో ఎం.పి.పి ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రిజిస్ట్రేషన్ చేసిన పట్టాల ను లబ్ధిదారులకు అందజేశారు.లబ్ధిదారులు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

యునైటెడ్ ఫోరం సభ్యులను కలిసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పెద్ద మశీదువీధిలో ఉన్న ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీస్ యునైటెడ్ ఫోరం కార్యాలయానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ విచ్చేశారు. ఫోరం సభ్యులను కలసి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు సహకరించాలని కోరారు. ఫోరం సభ్యులను పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలన్నా తెలుగుదేశం పార్టీ గెలవాలన్నారు. పార్టీలోకి రావాలని, కలసి పనిచేద్దామని ఆహ్వా నించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రప టాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్టీ విభాగం సభ్యులు మాకాని వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా ఎస్టీ అధ్యక్షులు గెర్రి చెంచయ్య, రాష్ట్ర యువత ఎస్సీ అధ్యక్షులు మణి, జిల్లా యువత అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు విద్యార్థినికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - పలమనేరు :పలమనేరు విద్యార్థిని, భాగీరథీ సునీల్ కుమార్, పల్లవి దంపతుల కుమార్తె, బి. భవ్య శ్రీ, ఈరోజు పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం తిరుపతి నందు 21వ కాన్వకేషన్లో, ఎం ఎస్ సి న్యూట్రిషన్ విభాగంలో, యూనివర్సిటీ టాపర్గా వచ్చినందుకు, ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా, గోల్డ్ మెడల్ అందుకో వడం జరిగింది.భవ్య శ్రీ బిఎస్సి న్యూట్రిషన్లో కూడా పద్మావతి మహిళా యూనివర్సిటీ టాపర్గా గా వచ్చి, గోల్డ్ మెడల్ సంపాదించింది. అదే విధమైన స్ఫూర్తితో చదివి, ఎంఎస్సీ గోల్డ్ మెడలిస్టుగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా, భవ్యశ్రీ మరియు వారి తల్లిదం డ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అలాగే ప్రొఫెసర్ ఏ జ్యోతి, రీసెర్చ్ స్కాలర్ మెడల్ కూడా అందుకోవడం జరిగింది.

అలరించిన చిన్నారి సాయి గ్రీష్మిత నాట్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ధూర్జటి కళా ప్రాంగణంలో శుక్రవారం చిన్నారి సాయి గ్రీష్మిత ప్రదర్శించిన నాట్యం అందరినీ అలరించింది. తన అభినయంతో ఆ బాలిక ఆహూతులను ఆకట్టుకుంది. ఓం శివ శంభో, అమ్మవారి భక్తి పాటలకు భరతనాట్యం చేసింది. అనంతరం ఆలయం తరపున సాయి గీష్మితకు తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవారి ప్రతిమ బహుమతిగా అందించారు. చిన్నారి సాయి గ్రీష్మిత భరతనాట్యం ను వీక్షించేందుకు ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి హాజరు అయ్యి, చిన్నారి సాయి గ్రీష్మిత ను ప్రత్యేకంగా అభినందించారు.

తిరుమలలో క్షేత్రపాలకుడికి వేడుకగా అభిషేకం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమలలోని గోగర్భం సమీపంలో గల రుద్రుని రూపమైన క్షేత్ర పాలకుడికి శుక్రవారం వేడుకగా అభిషేకం జరిగింది. తిరుమల క్షేత్రానికి పాలకునిగా ఉన్న రుద్రునికి మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చ కులు క్షేత్రపాలక శిల వద్దకు చేరుకున్నారు. పాలు, పెరుగు, చందనం, పన్నీరు, కొబ్బరినీళ్లు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఆ తర్వాత నైవేద్యం సమర్పించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

'ఎస్' ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు శ్రీకాళహస్తికి చెందినర యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో జలవినాయకస్వామి ఆలయం వద్ద శుక్రవారం అన్నదానం చేశారు. సుమారు 4,500 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు హేమ కుమార్ మాట్లాడుతూ 20ఏళ్ల నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నామన్నారు. ఇది పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయికిరణ్, షరీఫ్, ముఖేష్ శ్రీనివాసులు, నారాయణ సురేష్, ప్రదీప్ కుమార్, మునస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.ంది.

ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తొట్టంబేడు మండలం ఉపాధ్యాయనగర్ కు చెందిన శ్రీనివాసులు, ఆయన కుటుం బ సభ్యులు శుక్రవారం రూ. 1,00,020 విరాళంగా అందించారు. ఆలయ కార్యనిర్వ హణాది ,కారి ఎస్వీ నాగేశ్వరరావు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

నిత్యాన్నదానానికి రూ.1.01లక్షలు విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం మన్యం జిల్లా మామిడిపల్లెకు చెందిప ఎం.పద్మలత, విజయ కుమార్ అనే భకులు రూ. 1,01,121లు విరాళంగా అందిం చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

జీవిత బీమా సంస్థచే భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మహాశివరాత్రి పురస్కరించుకుని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు శుక్రవారం జీవిత బీమా సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ముక్కంటి ఆలయ మూడవ గోపురం సమీపంలో ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజరుర రవి చంద్రన్, ఉప అధికారి హరి, విస్తరణ అధికారులు మల్లిఖార్జున, ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి, నగేష్, తిరుపతి బ్రాంచ్ జయ మాధురి, సురేష్, ఎం. శ్రీనివా సులు,ఆనంద్,వెంకటేష్, శ్రీనివాసులు, మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు పట్టణంలో కేంద్ర బలగాలతో స్థానిక పోలీసు అధికారులు కవాతు నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు శుక్రవారం సత్యవేడు పట్టణంలో పుత్తూరు డిఎస్పి శ్రీనివా సులు రావు పర్యవేక్షణలో స్థానిక సీఐ దివాకర్ రెడ్డి, ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు డి.ఎస్.పి శ్రీనివాసులు రావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. ప్రతి ఓటరు పోలింగ్ బూత్ కి వెళ్లి వారి ఓటును నిర్భయంగా వేసుకోవచ్చు అని అన్నారు. అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఇప్పటికే గుర్తించిన సమసాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బందోబస్తు కూడా ఉంటుందన్నారు. అందువల్ల ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మహిళలకు ఆర్థిక ఆసరా భవిష్యత్తుకు భరోసా

- ఎంపీ మద్దిల గురుమూర్తి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పాదయాత్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చడం జరిగినదని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్ధిల గురుమూర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం వైయస్సార్ 'ఆసరా' సంబరాలు ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు, ఈ సంబరాలలో సత్యవేడు నియోజకవర్గం ఇన్చార్జి సమన్వయకర్త నూకతోట రాజేష్ ప్రత్యేకంగా పరిచయం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేపట్టినప్పుడు మహిళలకు ఇచ్చిన ఎన్నికల నాటికి ఉన్న రుణాలను డ్వాక్రా మహిళలకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు ,ఇప్పుడు నేటికి నాలుగు విడతలతో సంపూర్తిగా ఇచ్చిన హామీ ప్రకారం నిలబెట్టు కున్నారన్నారు ,మహిళల అభ్యున్నతికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ' ఆసరా' సంబరాలు అంబరాన్నంటాయి, అక్క చెల్లెమ్మల మోముల్లో నవ్వుల సిరులు కురిసాయన్నారు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి అధిరోహించిన తర్వాత మాట ప్రకారం డ్వాక్రా రుణాలు పూర్తిగా మాఫీ చేశారు మహిళలకు ఆర్థిక ఆసరా కల్పించారు నాలుగు విడతల్లో వైయస్ 'ఆసరా 'కుల మతాలకు అతీతంగా అందించడం జరిగిందన్నారు, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఆర్థిక ఆసరా తో ముఖ్యమంత్రి భరోసా కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో రెండోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. శివరాత్రి శుభాకాంక్షలు,మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు, జగన్మోహన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కార్యదర్శి ఆరణి విద్యానాథ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఉగ్గు మూడు సంధ్య, తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్, సత్యవేడు నియోజకవర్గం జె సి ఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, సింగల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బి వెంకటమ్మ,ఉపసర్పంచ్ కె ఎం రాజా, తులసి యాదవ్, బాల శేఖర్, కారణి హరిబాబు, తదితర కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

వందల కోట్లు విలువచేసే చెరువు భూముల ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో పదహైదు చెరువులు బంగారు పేట బొప్పాపురం వీరియవరం చెవిరెడ్డిపల్లి మల్లాల పేట అమ్మవారిపేట ధర్మాపురం ఉన్న పద్దైదు చెరువులు ఆక్రమణ అక్రమ గురయ్యాయి సర్వే నెంబరు 15 165. 128 .72. 262 .215 224. 153. 181. 143 .511 సుమారుగా 600 ఎకరాలు వెంకటగిరి టౌన్ పరిధిలో చెరువు భూములు ఉన్నాయి అవన్నీ సుమారు 200ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి అక్కడి రెవెన్యూ అధికారులు కానీ మున్సిపాలిటీ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు గానీ చెరువులు భూకబ్జాదారులు ఆక్రమించి ఇల్లు కట్టుకున్న అధికారులు పట్టించుకోకపోవడం లేదు చెరువు భూమి అక్రమ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెరువు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకో వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లిపాటి బాలకృష్ణయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చెరువు భూముల ఆక్రమణ ఆపకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని తెలిపారు.

జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సాదర స్వాగతం పలికిన తిరుపతి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ

విశాలాంధ్ర- రేణిగుంట : తిరుపతి జిల్లాలో నేడు మరియు రేపు మార్చి9 తేదీన రెండు రోజుల పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న జమ్ము కాశ్మీర్ గౌ. లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా గారికి తిరుపతి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ గారు సాదర స్వాగతం పలికారు. అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తికి బయల్దేరి వెళ్లారు. రేపు శనివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని వారు తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ కార్యక్ర ˆమంలో ప్రోటోకాల్ ఎస్డిసిభాస్కర్ నాయుడు,లైజన్అధికారి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికులు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: మనసంస్కృతి సేవా ట్రస్ట్ 2 వ వార్షికోత్సవం మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన సంస్కృతి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ డా.కె హరినాథరెడ్డి,చంద్రగిరి పంచాయతీ లో మహిళా పారిశుద్ధ్య కార్మికులు కు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. చంద్రగిరి మేజర్ పంచాయతీ మహిళా సర్పంచ్ రూపా రామమూర్తి ని ఘనంగా సన్మానించారు. పంచా యతీ కార్యాలయం ఆవరణంలో మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా హరినాథరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికింగా, రాజకీయం గా,విద్యా రంగం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది దేశం అభివృద్ధి లో కీలక భూమిక పోషించాలన్నారు. మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు మహిళలు ఆదర్శం అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకొని రాజకేయం గా ఉన్నత స్థానానికి ఎదగాలి అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ ఈఓ మహేశ్వరయ్య, సుబ్రమణ్యం యాదవ్, కడవేటి వెంకటముని, నరేష్ నాయుడు, దొరస్వామి పాల్గొన్నారు.

బడి సుధాయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్, బడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బడి సుధా యాదవ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చంద్రగిరి మహిళా రైల్వే స్టేషన్ లో ఉన్న మొత్తం మహిళా సిబ్బందిని ఆయన దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. దేశంలోనే రెండవ మహిళా రైల్వే స్టేషన్ చంద్రగిరిలో ఉండడం గర్వకారణని సుధా యాదవ్ కొనియాడారు. కుటుంబ భాధ్యతలతో పాటు విధుల్లో కూడా అంకితభావంతో పనిచేస్తున్న వారికి సన్మానం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మా గురువర్యులు గల్లా అరుణకుమారి అడుగుజాడల్లో నడుస్తూ ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నట్లు బడి తెలిపారు. సేవా కార్యక్రమాల్లో మాజీ మంత్రివర్యులు గల్లా అరుణకుమారి నాకు ఆదర్శమన్నారు. మహిళలే ఈ సృష్టికి మూల కారణమని ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలలో వారి పాత్ర గొప్పది. మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై వుందన్నారు. మహిళలు సమాజం లో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సమాజంలో స్త్రీ పురుష వివక్ష పూర్తిగా నిర్మూలించాలని ఎక్కడ అయితే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజింపబడారని పెద్దలు చెపుతారని అన్నారు. స్త్రీలను, బాలికలను సమానంగా గౌరవించి వారిని ఆదరించడం ప్రతి పురుషుడి కనీస ధర్మమని మహిళలు తమ కుటుంభాన్ని వదిలి, తమ ఆశయాలను వదిలి భర్తకు, పిల్లలకు, కుటుంభానికి తమ సర్వస్వం దారపోస్తారన్నారు. కుటుంభాన్ని తమ బిడ్డల భావిషత్ ను తీర్చిదిద్దటం కొరకు ఎంతో త్యాగం చేస్తారని అటువంటి మహిళలను కించపర్చటం, అగౌరవపచడం మంచిది కాదని హితవు పలికారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అంతేకాకుండా పురుషుల కంటే ఎక్కువ మహిళలే తమ టాలెంట్ నిరూపించుకుంటూ ముందడుగు వేస్తున్నట్లు తెలుపుతూ మరొక్క సారి మహిళలందరికీ బడి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సురుటుపల్లి శ్రీ పళ్లికొండేశ్వర స్వామివారికి టీటీడీ తరపున పట్టువస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర - తిరుపతి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రమైన సురుటుపల్లిలోని శ్రీ పళ్లికొండేశ్వర స్వామివారికి టీటీడీ తరఫున శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారి ఆలయ పారుపత్తేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి, వేదపారాయణదారులు పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్లారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయానికి టీటీడీ తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, ఆలయ పాలకమండలి ఛైర్మన్ బాలాజిరెడ్డి, ఈవో శరవణ, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో యమహా బ్లూ స్క్వేర్ ఔట్‌లెట్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ఇండియా యమహా మోటర్ (ఐవైఎం) ప్రైవేట్ లిమిటెడ్ నూతన బ్లూ స్క్వేర్ ఔట్‌లెట్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో శుక్రవారం ప్రారంభించింది. ఆర్కె ఎంటర్‌ప్రైజెస్' బ్యానర్‌పై తిరుపతి రేణిగుంట రోడ్డులో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ యమహా బ్లూ స్క్వేర్ షోరూమ్‌లు అత్యంత వ్యక్తిగతీకరించిన విధానం ద్వారా సమగ్రమైన సేల్స్, సర్వీస్, సపోర్ట్‌లో కస్టమర్‌లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. ఈ ప్రీమియం అవుట్‌లెట్‌లలోని ప్రతి విభాగం అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్స్‌లో లోతుగా పాతుకుపోయిన గ్లోబల్ బ్రాండ్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు గర్వించదగ్గ భావాన్ని వినియోగదారులకు కలిగించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఈ సిద్ధాంతానికి అనుగుణంగా మార్గనిర్దేశం చేయబడిన, యమహా బ్రాండ్ గర్వించదగిన రేసింగ్ వారసత్వాన్ని సూచించే "బ్లూ" యమహా ద్విచక్ర వాహనాల లోని ఉల్లాసకరమైన, స్పోర్టి, స్టైలిష్ శ్రేణితో కనెక్ట్ అవ్వడానికి క్యూరేటెడ్ ప్లాట్‌ఫారమ్‌కు ప్రతీకగా "స్క్వేర్" కలయిక ద్వారా కస్టమర్‌లతో తక్షణ సంబంధాన్ని ఏర్పరుచుకుందని తెలిపారు. దీన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరమేశ్వరుని సేవలో తరించిన సత్యవేడు ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం కైలాస కోనలో వెలసిన స్వామి అమ్మవారి సేవలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమానవుకు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఈ సుబ్రహ్మణ్యం మాజీ చైర్మన్ బత్తల భాస్కర్ యాదవ్ ఈవో ఎం కృష్ణ నాయక్ పాలకమండలి సభ్యులు అర్చకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవారి దర్శనం కల్పించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు సాయంత్రం నాగలాపురం మండలం సూట్పల్లిలో ప్రసిద్ధి చెందిన శ్రీ పల్లికొండేశ్వర స్వారుని సేవలో సత్యరెడ్డి ఎమ్మెల్యే కోనేటి యాజమాన్యం పాల్గొంటారు ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు అర్చకులు ఘన స్వాగతం పలికిన తర్వాత దర్శనాలకు కల్పించారు ఎమ్మెల్యేను దుశ్శాలున పూలమాలతో ఘనంగా సత్కరించి అనంతరం స్వామి వారు మహా ప్రసాదాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేశ్వర్ నాయక్ ఆలయ అర్చకులు గోవింద శెట్టి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటి నగరంలోని రాస్ గాంధీ కేంద్రంలో సిడి కండి గ గ్రామానికి చెందిన ఆకుల సుబ్బరత్నమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.. వృద్ధులను తల్లితండ్రులతో సమానంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడి కండిగా సర్పంచ్ ఆకుల మంగమ్మ, ఏఎంసి డైరెక్టర్ ఆకుల గోపి, ఆకుల గిరిధర్, ఆకుల చైతన్య, గాంధీ కేంద్రం పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే సాధికారత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహిళల్లో చైతన్యం వెల్లివిరిసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని రిటైర్డ్ ప్రొఫెసర్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఎస్ఎం షరీఫ్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన షరీఫ్ మాట్లాడుతూ స్త్రీ, పురుష సమానత్వం, మహిళా సాధికారత, సామాజిక చైతన్యం దిశగా ఐద్వా అహర్నిశలు పోరాడుతోందని కొనియాడారు. మహిళలు చైతన్యవంతులయితేనే సామాజిక మార్పు సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కుప్పమ్మ, రేవతి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

శైవ ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ముక్కంటికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు
పెద్ద ఎత్తున అన్నదానాలు కార్యక్రమాలు

విశాలాంధ్ర - చిట్టమూరు : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం చిట్టమూరు మండలంలోని శైవ ఆలయాలకు భక్తులు పోటెత్తారు.మండలంలోని యాకశిరి తిప్పపై వెలసిన భూపతేశ్వర స్వామి,ఏకసిరి పాటిమిట్టలోని నగరీశ్వర స్వామి, మల్లాంలోని మార్కండేయ స్వామి, కోమలేశ్వర స్వామి,చిట్టమూరు, గుణపాడుల లోని శివాలయాలలో ముక్కంటికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఆయా ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చిస్వామిని దర్శించుకున్నారు.యాకశిరి తిప్పపై కొలువైన బోపతేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు మార్గమధ్యంలో పుదూరు వద్ద మాతా అల్లాడి గోశాల నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.శివనామ స్మరణలతో శైవ ఆలయాలు మార్మోగాయి. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు నిర్వాహకులు తీర్థ,ప్రసాదాలు అందజేశారు.పలు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

అలరించిన చిన్నారి హర్షిత నాట్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ధూర్జటి కళా ప్రాంగణంలో శుక్రవారం హర్షిత సూర్యకుమార్ ప్రదర్శించిన నాట్యం అందరినీ అలరించింది. తన అభినయంతో ఆ బాలిక ఆహూతులను ఆకట్టుకుంది. ఓం శివ శంభో, హనుమాన్ చాలీసా, అన్నమ య్య కీర్తనలు, అమ్మవారి భక్తి పాటలకు భరతనాట్యం చేసింది. అనంతరం ఆలయం తరపున హర్షితకు తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవారి ప్రతిమ బహుమతిగా అందించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు విధి విధానలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా డాక్టర్లు ,నర్సులు, శానిటేషన్ సిబ్బంది 32 మందికి పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ ద్వారా కేక్ కట్ చేసి దుస్సాలవా పూలమాలలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బందిని ఉద్దేశించి వాకర్స్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించి రాబోయే రోజుల్లో మగవారితో సమానంగా నిలవాలని, వైద్య రంగంలో వారు చేసిన సేవలను ముఖ్యంగా కరోనా సమయంలో వారి కుటుంబాలను సైతం లెక్కచేయ కుండా కరోనా బాధితులకు ధైర్యం చెప్పి కొన్ని వేల మంది కుటుంబాలను ప్రాణాల నుండి కాపాడిన ఘనత వైద్య రంగానికి చెందిన మహిళల దేననీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ నడక సంఘ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవి రాజు, గవర్నర్ ఎలెక్ట్ మాధవ నాయుడు, పుత్తూరు వాకర్స్ అధ్యక్షులు ,కేఎల్ ఎన్ మూర్తి కార్యదర్శి శ్రీ మునికృష్ణయ్య, జయ రామానాయుడు యుగంధర్ రాజు మురగారెడ్డి ,కుప్పయ్య శెట్టి, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయాలలో కిట కిటలాడిన భక్తులు



విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని కార్వేటినగరంకు రెండు కిలోమీటర్ల దూరంలో సుద్దగుంట వద్ద వెలసివన్న సదాశివేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి. ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి కార్వేటినగరం వాసులే కాకుండా, తమిళనాడు బెంగళూరు నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వక కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. అదేవిధంగా కార్వేటినగరం స్కంద పుష్కర్ణి వద్ద వెలసి తంగా మహేశ్వర ఆలయంలో అభిషేకాలు నిర్వహించి,భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కలు తెచ్చుకున్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాలతో నిండిపోయింది. ఈ కార్యక్రమం ఆలయ నిర్వహణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు.

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు:-జాతీయ మహిళా దినోత్సవని పురస్కరించుకొని మండల మహిళ సమైక్య ఏపిఎం రవికుమార్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి వారిలో పోటీ తత్వాన్ని నింపడం జరిగింది గెలుపొందిన వారికి ఎస్బిఐ శాఖ పుంగనూరు మేనేజర్ నరసింహులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అనంతరం మహిళా దినోత్సవ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీఎం రవికుమార్ మాట్లాడుతూ మహిళ జాతీయ దినోత్సవని మహిళలతో కలిసి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు నేటి సమాజంలో ప్రతి మహిళ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే నిజమైన మహిళా జాతీయ దినోత్సవం జరుపుకోవచ్చున్నారు మహిళలు సైతం అన్ని రంగాల్లో రాణించడం కొరకు కృషి చేయాలని పట్టుదల ఉంటే ఏది సాధ్యం కానిది లేదన్నారు మహిళలంతా అభివృద్ధి చెందడం కోసం మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల సమైక్య సీసీలు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు శ్రీకామాక్షీ సమేత సదాశివేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి ఆర్.కె.రోజా

- మంత్రి రోజమ్మ చేతుల మీదుగా భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : పుత్తూరు శివరాత్రి పర్వధినాన్ని పురస్కరించుకొని పుత్తూరు కార్వేటినగరం రోడ్డులో వెలసియుండు శ్రీ కామాక్షి సమేత సదాశివేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం నాడు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన క్రీడాశాఖా మంత్రి ఆర్.కె.రోజా సంధర్శించారు.శివరాత్రి సంధర్భంగా జరిగిన మద్యాహ్నకాల అభిషేకం మరియూ ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు పుత్తూరులోనే ప్రముఖ ఆలయంగా ప్రసిద్దిచెందిన ఈ ఆలయ అభివృద్దికి కృషిచేసి అన్నిరకాల సహాయ సహకారాలు అందించిన మంత్రి ఆలయ కమిటీ సిబ్బంది ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి పూజారులూ, కమిటీ సభ్యులు శాస్త్రోకంగా స్వాగతం పలికారు మనస్పూర్తిగా కోరిన వెంటనే కోరికలు తీర్చే భక్తసులభుడు, భోళాశంకరుడైన శివుడిని కొలవడం వల్ల మనకు సకల సౌలభ్యాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు నగరి నియోజకవర్గం లోని ప్రముఖ ఆలయాలన్నింటినీ అభివృద్ధిచేసే భాగ్యం నాకు కలిగిందని, అది భగవంతుని అనుగ్రహంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారుఆలయంలో మంత్రి రోజమ్మ చేతుల మీదుగా భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి భక్తుల సేవలో పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: నారాయణ వనం కైలాస కోన చైర్మన్ సుబ్రహ్మణ్యం ఆహ్వానం మేరకు పుత్తూరు నుండి 30 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కైలాస కోన నందు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లను వాటర్ సప్లై ను స్నానపు ఘటాలలో క్యూ లైన్లతో సర్దు బాటు చేయడం భక్తులకు ఎటువంటి అవనించనీయ కార్యక్రమాలు జరగకుండా జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర ఆధ్వర్యంలో విద్యార్థులు సేవలు అందించారు ఈ కార్యక్రమంలో గైడ్స్ లీడర్ యువ శ్రీ , శైలజ, దీపిక ,రేంజర్ లీడర్స్ భువనేశ్వరి, సుప్రియ, రోవర్ లీడర్ హేమాద్రి , జై కుమార్ జెడ్పి హై స్కూల్ గర్ల్స్ , మెయిన్ స్కూల్ మరియు గెట్ పుత్తూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైభవోపేతంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం మదనంబేడు శ్రీమరగదాంబిక రామలింగే శ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్స వాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి .శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని ఆలయంలో రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఉదయం ఏడు గంటల నుంచి 10:30 వరకు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఆలయ తాత్కాలిక అర్చకులు సురేష్ మరగదాంబిక రామలింగేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహిం చారు. తదనంతరం వివిధ పుష్పాలతో అలంకరించి ఆభరణాలు తొడిగారు. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పలువురు దాతల సహాయంతో ఆలయంలో అన్నదానం నిర్వహించారు.ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో స్వామి వారి సేవలో పలువురు నేతలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. టిడిపి సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్,సంతోష్ కుమార్,బిజెపి మండల అధ్యక్షులు మునిప్రతాప్ తదితరులు రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు జరిపారు.అలాగే అలిమేలుమం గాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ శిరీష శ్రీనివాసరెడ్డి,ఢిల్లీబాబుయాదవ్ తదితరులు కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.ఈ క్రమంలో శు క్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు మదనంబేడు గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఆలయం వద్ద పొంగళ్ళు వండి స్వామివారికి నైవేద్యం సమర్పించి పూజలు జరిపారు.తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాత్రి 7 గంటల నుంచి భరతనాట్యం ,కోలాటాలు,పండరి భజన,గొబ్బిల్లు తదితర ప్రదర్శనలు చేయనున్నారు.శుక్రవారం అర్ధరాత్రి వేళ శ్రీరామలింగేశ్వర స్వామికి లింగోద్భవ పూజలు నిర్వహించనున్నారు.దాత విజయ్ కుమార్ విజయలక్ష్మి దంపతుల సహకారంతో ఆలయము వెలుపల ఉపదేవత మూర్తులకు షెడ్డు నిర్మించారు.కాగా గ్రామరెడ్డి రంగనాథం ఆధ్వర్యంలో నిర్వాహకులు వెంకటేశులు,మురగయ్య,రోస్ శెట్టి,నీరువాయి బాలయ్య, నుంగంబాకంగోపి తదితరుల పర్యవేక్షణలో మహాశివరాత్రి ఉత్సవాలు కొనసాగింది.

జన్మస్థలం శివాలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : "హరహర మహాదేవ.. శంభో శంకరా.. అంటూ భక్తుల శివనామ స్మరణతో శైవాలయాలు మారు మోగాయి.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పరమ శివుని దర్శించారు." ప్రతి ఏటా మహా శివరాత్రి పర్వదినాన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శైవ క్షేత్రాల్లో పట్టు వస్త్రాలు సమర్పించినట్టుగానే ఈ ఏడాది కూడా సారె సమర్పణ చేశారు దర్శించారు. తిరుపతి నుంచి అనుప్పల్లి పంచాయతీ రేకుల చేను జన్మస్థలం ఆలయం చేరుకున్న చెవిరెడ్డి దంపతులకు ఆలయ నిర్వాహకులు కొర్లగుంట గురునాథరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి తీసుకు వెళ్లిన పట్టు వస్త్రాలను స్వామి వారికి అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించారు. ఆ తర్వాత ఆలయ ముఖ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులకు అక్కడి మహిళలు భక్తితో తయారు చేసుకుని వచ్చిన ప్రసాదాలు ఇవ్వడంతో ఆనందంగా స్వీకరించారు.అనంతరం బొప్పరాజు పల్లి వద్ద జంబుకేశ్వర ఆలయం, అనుప్పల్లి రేకుల చేను వద్దనున్న స్వామివారిని దర్శించి శివారాధన చేశారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మండలంలోని తోక గుట్టలో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి, రాయల్ చెరువు కట్ట కింద వెలసిన జలకంఠేశ్వర స్వామివారలకు వస్త్రాలు సమర్పించారు స్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుడా చైర్మన్ వెంట,ఎంపిపి ఏ వి బ్రహ్మానందం రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు వల్లేటి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటరెడ్డి,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి ఆర్ లావణ్య చంద్రబాబు, సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, వైయస్సార్ సిపి నాయకులు సాయి శశి కాంత్,కామసాని శంకర్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారు మోగిన శైవాలయాలు

ప్రముఖ శైవాలయాల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చంద్రగిరి: భక్తుల శివనామ స్మరణలతో మండలంలోని శైవాలయాలు మారు మోగాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పరమ శివుని దర్శించుకొన్నారు. ప్రతి ఏటా మహా శివరాత్రి పర్వదినాన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శైవ క్షేత్రాల్లో పట్టు వస్త్రాలు సమర్పించినట్టుగానే ఈ ఏడాది కూడా సారె సమర్పణ చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి తీసుకు వెళ్లిన పట్టు వస్త్రాలను స్వామి వారికి అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించారు. ఆ తర్వాత ఆలయ ముఖ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు అక్కడి మహిళలు భక్తితో తయారు చేసుకుని వచ్చిన ప్రసాదాలు ఇవ్వడంతో ఆనందంగా స్వీకరించారు. ప్రముఖ శైవాలయాల్లో ప్రత్యేక పూజలు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రముఖ శైవాలయాలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు సారె సమర్పణ చేసి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. చంద్రగిరి మండలం శేషాపురం వద్ద వెలసిన శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం, చంద్రగిరి శ్రీ శ్యామలాంబ సమేత మల్లీశ్వర స్వామి ఆలయం, నాగాలమ్మ గుడి, తొండవాడ శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయా లలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులకు ఆయా ఆలయ కమిటీ పెద్దలు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

సృష్టికి మూలం మహిళ

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్:సృష్టికి మూలం మహిళా అని, స్త్రీలను గౌరవించడం మన బాధ్యత అని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం, ముండ్లపూడి గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రారంభించి విజయవంతం చేయడంతో దేశంలోనే రాష్ట్రం నంబర్-1గా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, మహిళలకు భద్రతా విధానంలో దేశానికే తెలుగుదేశం పార్టీ ఆదర్శమన్నారు. మహిళను పూజిస్తే దేవతలు సంచరిస్తారని పురాతనకాలం నుంచి వస్తున్న ఆనవాయితీని కొనసాగించాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు

- ఎస్సై కోట రహీం రెడ్డి

పట్టణ పురవీధుల్లో సెంట్రల్ టీం తో ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామని ఎస్సై కోట రహీమ్ రెడ్డి అన్నారు.సెంట్రల్ టీం తో పట్టణంలోని జి ఎన్ టి రోడ్ లలిత జ్యువెల రీ షాప్ నుండి బయలుదేరి హోలీ క్రాస్ సర్కిల్ మీదుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ షార్ వై జంక్షన్ రైల్వే గేట్ కచేరి వీధి ద్వారా తిరిగి లలిత జ్యువె లర్స్ షాపు వద్దకు చేరుకోవడంతో ఫ్లాగ్ మార్చు పూర్తి చేశారు.

నా ధ్యాస, ఊపిరి చంద్రగిరి అభివృద్ధే

అవకాశం ఇస్తే అండగా నిలుస్తా : ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధే నా ధ్యాస, ఊపిరి అని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శుక్రవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, ముండ్లపూడి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.

పల్లెల్లో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

శివాలయాల వద్ద అన్నదానాలు

శివయ్య విగ్రహాలకుక ప్రత్యేక పూజలు

మోత మోగుతున్న శివలీలలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా శుక్రవారం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని శ్రీదన మల్లి ,కల్లూరు , ఉచ్చూరు, అక్కరపాక, పూల తోట,కటవపల్లి తదితర గ్రామాల్లో ఉన్న శివాలయం వద్ద భారీగా విద్యుత్ అలంకరణతో ముస్తాబు చేశారు. ఉదయం నుండి భక్తి కీర్తనలతో శివాలయాలు మ్రోత మోగాయి. భక్తులు పరమేశ్వరుని దర్శించుకుని పూజలు పురస్కారాలు చేశారు. శివాలయం వద్ద అన్నదానం కార్యక్రమాలను గ్రామంలోని ప్రజల ఏర్పాటు చేశారు.

శైవక్షేత్రాలకు పట్టు వస్త్రాలు సమర్పించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : మహా శివరాత్రి వేడుకలు చంద్రగిరి నియోజకర్గంలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతూ మహాశివరాత్రి శోభను సంతరించుకున్నాయి. తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శైవ క్షేత్రాలను దర్శించారు. కైలాసనాథ మనసా స్మరామి అంటూ పట్టు వస్త్రాలను సమర్పించారు. వేకువజామున తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించారు. అనంతరం తిరుపతి రూరల్ మండల పరిధిలో పైడిపల్లి లింగేశ్వర స్వామి, సి.గొల్లపల్లిలో ప్రసన్న పార్వతి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామిని, మల్లంగుంట శ్రీరామ నందీశ్వర స్వామిని, చిగురువాడ స్వర్ణముఖి శివాలయం, దుర్గ సముద్రంలో స్వయంభూ నాగలింగేశ్వర స్వామిని, సాయినగర్ లలో వెలసిన శివాలయాలను దర్శించారు. అంతకుముందు పట్టు వస్త్రాలతో ఆలయాలకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేశారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శివనామస్మరణతో స్వామి వారిని దర్శించుకున్నారు. రామచంద్రా పురం మండలంలో అడపారెడ్డి పల్లిలో, రాయల చెరువు కట్ట వద్ద, గంగిరెడ్డి పల్లిలోని శివాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వామి అమ్మవార్లను దర్శించారు. తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల్లో అలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పలు ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మైక్ సెట్ లు అందజేత... తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సందర్శించిన శివాలయాలకు రూ.30 వేలు విలువ చేసే మైక్ సెట్ లను శుక్రవారం అందజేశారు. పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడమే కాకుండా భక్తితత్వాన్ని అలవర్చేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మైక్ సెట్ లు అందుకున్న ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. పైడిపల్లిలో.. పైడిపల్లిలో మాస్టర్ సివివి యోగా ఆశ్రమం భవన ప్రారంభోత్సవానికి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. కుల, మత, లింగ వివక్ష లేకుండా యోగాభ్యాసం చేయబడుతుండటం గొప్ప విషయంగా మోహిత్ రెడ్డి అభివర్ణించారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా దోహదం చేస్తుందన్నారు. ఆశ్రమం మేనేజింగ్ డైరెక్టర్ సరోజినీ, నిర్వాహకులు లక్ష్మీ మూర్తి, శ్రీనివాస చార్యులు, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయంలో అంగరంగ వైభవంగా

మహాశివరాత్రి ఉత్సవాలు

- స్వామి దర్శనంలో భక్తులతో పోటెత్తిన సురుటుపల్లి ఆలయం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి అరుణానది తీరాన బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపకాంతులతో అలంకరించడంతో మిరుమిట్లు గోల్పుతున్నాయి.దీంతోపాటు పలు రకాల పండ్లు,మొక్కజొన్నలు, పుష్పాలతో ఆలయంలోని గర్భగుళ్ళు, నంది మండపం,ముఖమండపం అలంకరించడంతో భక్తులను కనువిందు చేస్తున్నాయి.మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి భక్తులు క్యూ లైన్ల ద్వారా స్వామివారిని సందర్శించి పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల సంఖ్య క్రమేనా పెరగడంతో సురుటుపల్లి ఆలయం కిక్కిరించిపోయింది.ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలు భాగంగా 9వ రోజు ఆలయంలో ఉదయం ఐదు గంటలకు యాగశాల పూజ, 10 గంటలకు ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు.దీంతోపాటు నాలుగు కాలాల అభిషేకంలో భాగంగా సాయంత్రం ఏడు గంటలకు ఒకటవకాల పూజ, రాత్రి 9 గంటలకు రెండవ కాల పూజ, అర్ధరాత్రి 12 గంటలకు మూడవ కాల పూజ, తెల్లవారుజామున నాలుగు గంటలకు నాలుగవ కాలపూజ నిర్వహిస్తారు.మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలోనే ధర్మకర్తల మండల సభ్యులు దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగింది . ఈ నేపథ్యంలోనే స్థానిక సీఐ దివాకర్ రెడ్డి పర్యవేక్షణలో నాగలాపురం,సత్యవేడు ఎస్ఐలు ఓబయ్య,వీరాంజనేయులు ఆధ్వర్యంలోనే పోలీసు బృందం ఆలయంలో భక్తుల రద్దీ,భద్రతను పర్యవేక్షించారు.దీంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మహాశివరాత్రి శుక్రవారం రోజున ఆలయంలో సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరు గంటల మధ్య బెంగళూరుకు చెందిన దాదాపు 20 మంది నాట్య ప్రదర్శన చేశారు.ఆరు గంటల నుంచి 8 గంటల మధ్య తమిళనాడు ఊతుకోట అన్నయ్ కళాక్షేత్రం బృందం భరతనాట్యం, రాత్రి 9 గంటల నుంచి 12 గంటల మధ్య చెన్నై జంబు బృందం భక్తి పాటల కచేరి నిర్వహించారు ఈ క్రమంలో సాయంత్రం 7:00 నుంచి 9 గంటల మధ్య వృషభ వాహనంపై పార్వతీ పరమేశ్వరులు ఊరేగారు. ఉభయ దాతగా మాజీ ఆలయ చైర్మన్ మునిశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.మహాశివరాత్రి ఉత్సవ ఉత్సవం సందర్భంగా పలు సేవా సేవా సంస్థలు అన్నదానం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.పలువురు ప్రముఖులు ఆలయాన సందర్శించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.ఈ నేపథ్యంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం సురుటుపల్లి ఆలయానికి పట్టువస్తున్న సమర్పించింది.టీటీడి సూపర్డెంట్లు ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, సిబ్బంది జయచంద్ర రెడ్డి తదితరులు మంగళ వాయిద్యాలు మధ్య అమ్మవారికి పట్టు వస్త్రాన్ని ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డికి అందించారు.ఈ క్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కార్తికేసన్ బృందం వారిని ఆశీర్వదించి ఫల పుష్పాలు అందించారు. ఉదయం 5 నుంచి ప్రారంభమైన భక్తుల రద్దీ మర్నాడు శనివారం ఉదయం వరకు కొనసాగింది.దీంతోపాటు మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల మధ్య నందీశ్వరునికి ప్రదోష పూజలు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యుడు ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి,ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు ఆనందుడు,మునివేలు,మంజుల ఉమాపతి,కవిత సందీప్,సత్యపొన్నియన్,చిత్రారఘు ప్రత్యేక ఆహ్వానితులు రాధాకృష్ణారెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధనారీశ్వరుడు అలంకారంలో శ్రీశక్తి చాముండేశ్వరి దేవి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : మహాశివరాత్రి పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ శక్తి చాముండేశ్వరీ దేవి ఆలయంలో ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం,అలంకారం చేశారు.అమ్మవారు అర్ధనారీశ్వరుడు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

వైసిపి అభ్యర్థి సంఘ విద్రోహ శక్తి : టిడిపి

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఒక సంఘ విద్రోహ శక్తిని టిడిపి నేతలు ఆరోపించారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు టిడిపి అభ్యర్థి గురుజాల జగన్మోహన్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుకుంట విజయబాబు తదితరులు విలేకరులతో మాట్లాడు చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పై ఇప్పటికే ఆరు కేసులు నమోదయినట్లు చెప్పారు. చిత్తూర్ వైసిపి అభ్యర్థి పై ఎర్రచందనం అక్రమ రవాణా మాదకద్రవ్యాల విక్రయం తదితర నేరాలపై కేసు నమోదు అయినట్లు ఆరోపించారు. లోకల్ నాన్ లోకల్ ఎవరన్నది ప్రజలకు తెలుసు అని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు పాలనలో చిత్తూరు నియోజవర్గం ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదన్నారు. చిత్తూరు తాగునీటి సమస్య పరిష్కారానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ నే అన్నారు . గత ఐదు సంవత్సరాలుగా చిత్తూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా రౌడీయిజం పెరిగిపోయింది అన్నారు. చిత్తూరు అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమైందన్నారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు కాజూరు బాలాజీ ,సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, మోహన్ రాజ్ పాల్గొన్నారు.

బహుళ అంతస్తు పై అగ్నిప్రమాదం.. తప్పిన పెను ముప్పు



విశాలాంధ్ర - వి.కోట: మండల కేంద్రంలోని కే. జి. ఎఫ్ రోడ్డు లో ఉన్న స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట శుక్రవారం మధ్యాహ్నం ఓ బహుళ అంతస్తు పై అగ్నిప్రమాదం సంభవించింది. దాసార్లపల్లి గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తి కి చెందిన బహుళ అంతస్తు లోని పైన ఉన్న గృహంలో జరిగిన అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియ రాకున్నా...భవనానికి కొంతమేర ఆస్తి నష్టం సంభవించగా ఈ ప్రమాదం వల్ల పక్కనే ఉన్న సా మిల్లు కు అగ్ని కీలలు తాకి ఉంటే అసలే మిట్ట మధ్యాహ్నం మంచి ఎండ ఉండటంతో అది పెను ప్రమాదం గా మారి సామిల్లులో నిల్వ ఉన్న కొయ్య సామాగ్రి తో పాటు సామిల్లులోని యంత్రాలు మొత్తం కాలి బూడిదై లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించేది. స్థానికులు తేరుకొని మంటలు ఆర్పే ప్రభుత్వం చేశారు.మండలంలో అగ్నిమాపక కేంద్రం లేక పోవడంతో కుప్పం - పలమనేరు లోని అగ్ని మాపక కేంద్రాలకు సమాచారం అందించారు. లక్ష కు పైగా జనాభా ఉన్న మండలానికి అగ్నిమాపక కేంద్రం ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల ఇదే రోడ్డు లో ఓ ఫర్నీచర్ తయారీ కేంద్రంలో తెల్లవారు జామున అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా కుప్పం నుండి అగ్నిమాపక వాహనం వచ్చే వరకు ఫ్యాక్టరీ మొత్తం కాలి బూడిదై లక్షల్లో ఆస్తినష్టం వాటిల్లిన విషయం పాఠకులకు తెలిసిందే.

శ్రీశ్రీశ్రీ నాగిలేరు సదాశివేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్కె రోజా మహాశివరాత్రి పురస్కరించుకొని పుత్తూరు రూరల్ మండలం వేణుగోపాలపురం, తడుకు పంచాయతీ నందు నాగినేని సదాశివేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు మహా శివరాత్రి సందర్భముగా ప్రకృతి రమణీయమైన ఆధ్యాత్మికులకు భూకైలాసమై పురాణ ప్రసిద్ధి అయిన-దేవఋషి-మునిగణములు వృక్షరూపులై సదా సదాశివుని సేవలో నిమగ్నమై యుందు సదాశివ కోనకు తమ పాప పరిహార్థమై కామితార్థమున నీడేర్చుకొనుటకై విచ్చేయు అశేష భక్త జన కోటికి కైలాసగిరి పాదముల నాగిలేరు వద్ద మంత్రి అన్నదాన కార్యక్రమ నిర్వహించారు ఆలయ కమిటీ వారు మంత్రి ఘనస్వాగతం పలికారు ఆలయ పూజారులు విశేష పూజలు జరిపి వేదమంత్రాలతోమంత్రిఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు శివాలయాలు శుక్రవారం భక్తులతో కిటకిట లాడాయి. ఎస్ .ఎస్. కొండ సిద్దేశ్వర స్వామి ఆలయంలో లింగోద్భవం, కొత్త కోనలో శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయం లో, గంగాధర నెల్లూరులో గంగాధరేశ్వర స్వామి ఆలయంలో, మహాదేవ మంగళంలోని మహదేవుని ఆలయంలో, వెజ్జు పల్లెలో ఆవుదేవర నందీశ్వర స్వామి దేవాలయంలో, వేల్కూర్ లోని శివాలయంలోనూ ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకంతో పాటు అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణలతో స్వామివారిని సందర్శించుకున్నారు. శివ జాగరణ చేసే భక్తుల కోసం శుక్రవారం రాత్రి హరికథ కాలక్షేపం కోలాటాలు, చెక్కభజనలతో భక్తులను అలరించారు.

స్వర్ణగిరి మల్లేశ్వర స్వామిని దర్శించుకొన్న ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం : సంగన పల్లి లో మల్లప్ప కొండపై వెలిసియుండు స్వర్ణగిరి మల్లేశ్వర స్వామి వారి దేవాలయం నందు మహా శివరాత్రి పర్వదినం సందర్భముగా మహా శివరాత్రి మహోత్సవ కార్యక్రమాల్లో కుప్పం నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఇంచార్జ్, శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ భరత్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

రేపు చిత్తూరులో శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించి ఆంధ్రభోజుడుగా వాసికెక్కి స్వర్ణ యుగాన్ని తలపించిన శ్రీ కృష్ణదేవరాయల విగ్రహాన్ని ఆదివారం చిత్తూరు నగరంలో ఆవిష్కరించినట్లు బలిజ సంక్షేమ సంఘం నేతలు రవి ,నందగోపాల్, రవి నాయుడు ,తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి ఈ విగ్రహం ఏర్పాటు కోసం సుమారు 50 లక్షల రూపాయలు సొంత నిధులు వ్యయం చేసినట్లు చెప్పారు. ఈ విగ్రహం ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అడిగిన వెంటనే విజయానంద రెడ్డి విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. బలిజ కులస్తులు ఎప్పటికీ ఆయన సేవలను మర్చిపోకూడదన్నారు. ఈ విగ్రహావిష్కరణకు అధిక సంఖ్యలో బలిజ కులస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘ నేతలు రమణ రెడ్డప్ప మధుసూదన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకంలో కళ్ళ జోళ్ళు పంపిణీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి గ్రామంలో వైద్య ఆరోగ్య నిపుణులు జగనన్న సురక్ష కార్యక్రమలను నిర్వహించారు. ఈ క్రమంలో వైద్యశిబిరంలో రోగ బారిన పడిన వారికి గత కొన్ని రోజుల క్రితం వైద్యనిపుణులు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి చూపు సమస్య లు ఉన్నవారిని అధికారులు గుర్తించారు. కంటి సమస్య పరిష్కారం కోసం వారికి ప్రభుత్వం వారు 213 కళ్ళ జోళు ఉచితంగా శుక్రవారం కంటి వైద్యనిపుణులు మండలం లో 8 ప్రదేశాల లో గుర్తించిన వారికి అందజేయాలని జిల్లా అందత్వ నివారణ సంస్థ వైద్యులు డా.నరసింహులు సోమల ప్రభుత్వ వైద్యశాల లో సిబ్బందికి అందజేశారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో హాజరైన వారు వారి వారి సచివాలయంలలో సంబంధించిన అధికారులు వద్దకు వెళ్లి కళ్ళ జోళ్ళు ను తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరనాథ్, ఏ.ఎన్.ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిద్దెల హరిచే చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మిద్దెల హరి చేతుల మీదుగా శుక్రవారం పట్టణంలోని వెంకటగిరి బస్టాండు వద్ద చలివేంద్రం ప్రారంభించారు. వేసవి ప్రారంభమైనందున భక్తుల సౌకర్యార్థం ఈ చలివేంద్రం ప్రారంభిస్తున్నట్లు మిద్దెల హరి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రాజవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కాగా వైసీపీ పట్టణ బీసీ విభాగ అధ్యక్షులు ఆర్కాడ్ శంకర్, రవి గౌడ్ నేతృత్వంలో మిద్దెల హరి మజ్జిగ పంపిణీచేశారు. ఈకార్యక్రమంలోమాజీకౌన్సిలర్జయదేవన్గిరి, అమ్మపాలెం చిట్టి (మధుసూదన్ రెడ్డి గున్నేరి) ఇసుకమట్ల బాల, గంజి వెంకటేష్, దావాలగిరి, గంగయ్య, నాగేంద్ర, రాజు, క్రిష్ణ, నారాయణ , సుబ్బారావు, అయ్యన్నపేట బాబు, వెంకటేష్, దావాల బాబు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

జీడీ నెల్లూరుకు డిప్యూటీ సీఎం చేసిందేమి లేదు

(ఫోటో 72)

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్, జనసేన ఇన్చార్జి పొన్నా యుగంధర్

విశాలాంధ్ర- గంగాధరనెల్లూరు: డిప్యూటీ సీఎం పదవి ఉండి కూడా గంగాధరనెల్లూరు నియోజకవర్గానికి నారాయణస్వామి చేసింది ఏమి లేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పొన్న యుగంధర్ ధ్వజమెత్తారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, మన ఇంటికి మన డాక్టర్ థామస్, టిడిపి సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా గంగాధరనెల్లూరు మండలం కొట్రకోన పంచాయతీలో శుక్రవారం స్థానిక నేతలతో కలిసి థామస్ , పొన్నా యుగంధర్ లు పర్యటించారు. ఈసందర్భంగా గారంపల్లెలో వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ మహదేవన్ తో పాటు 14మంది బీసీ నేతలకు థామస్ పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణమ నాయుడు, వెంకటేష్ ,శ్రీధర్ యాదవ్ స్వామి దాస్, దేవసుందరం, ప్రసాద్ నాయుడు ,నరసింహులు నాయుడు ,చంద్రబాబు గౌడ్, దీపక్ చౌదరి, శరవణ కుమార్, జ్యోతి యాదవ్, సునీల్, జనసేన నేతలు జయపాల్ రాజు, శోభన్,గుణ, యువరాజు పాల్గొన్నారు.

దుర్గం కొండకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలోని ఆవులపల్లి పంచాయతీ కి చెరిన దుర్గం కొండ పురాతన చరిత్ర గల శైవ క్షేత్రాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు.ఎలా గతంలో ఈ కొండలో గార్గేయ మునీశ్వర స్వామి తపస్సు చేసిన సంగతి ని పూర్వీకులనుండి తెలియవచింది.ఈ క్రమంలో దట్టమైన అడవుల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండ కింద ఒక గుహలో ఉన్నట్లు సమాచారం. ఇదివరకు స్వామి దర్శనం కొరకు వెళ్లాల్సిన అవసరం ఏర్పడితే కింద నుండి భక్తులు నడక దారిలో ను మరి కొందరు ట్రాక్టర్లో ప్రయనించేవారు.దర్శనం కొరకు భక్తులు మునుపు వెదురు కొమ్మలపై పూజ ప్రదేశానికి చేరుకొనే వారు. ఇక్కడ కు భక్తులు రావాలంటే ఎంతో నియమ నిబంధనలను పాటించాలని వేద పండితులు చెబుతున్నారు. ఈక్రమంలో భక్తులు కూడా నిష్టగా ఉన్నవారే స్వామి దర్శనం కోసం వెళ్ళా లని పూర్వీకులుచెబుతున్నారు. పురాతన మహిమలు ,ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన ఈ ప్రదేశం ను పర్యాటక స్థలంగా మార్చాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ఎం.పి.మిథున్ రెడ్డి దృఢ సంకల్పం తో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఈ ప్రదేశం పవిత్రతను తెలియ జేశారు.ఆయన స్పందిస్తూ ఈ ప్రదేశంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు సూచించారు. వెంటనే అధికారులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహాయ సహకారాలు తో సూచనలు తో దుర్గం కొండకు రాకపోకలకు తిరుమలకు రహదారి నిర్మాణం ఏవిదంగా ఉందొ అదే విదంగా అఘా మేఘాలు పై రోడ్డు నిర్మాణం పనులు పూర్తి స్థాయిలో ముగించడమైనది. అంతే కాకుండా కొండ పై భక్తులు ఉండడానికి సౌకర్యం గా ఒక మందిరాన్ని ,24 గం.లు విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించారు.గత సం.లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు కోసం ఆర్.టి.సి.నుండి ప్రత్యేక బస్ లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ సం.కూడా స్వామి వారి దర్శనం కోసం ప్రత్యేక బస్సు లను ఏర్పాటు చేశారు.ఈ విదంగా దుర్గం కొండ కు భక్తులు అధికంగా వెళ్లి స్వామి వారిని దర్శించి ,తమ మొక్కులు చెల్లించుకున్నారు.

మహిళలే మహారాణులు జనసేన వీర మహిళలకు ఘన సన్మానం

విశాలాంధ్ర – గూడూరు : మహిళలు మహారాణులని, అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా దూసుకుపోతున్నారని జనసేన పార్టీ నాయకులు, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ అన్నారు. శుక్రవారం గూడూరు సొధుపేటలో ఉన్న నయీమ్ నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన వీర మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కల్యాణ్ ఆదేశాలతో వీర మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వీర మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ యువత నియోజకవర్గ అధ్యక్షుడు, కార్యదర్శి, పలువులు జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి కనిపించని భక్తుల రద్దీ

ప్రయోజనం లేని క్యూలైన్లు.. పోలీస్ యంత్రాంగం హల్ చల్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అధికారులు చేపట్టిన ఏర్పాట్లు అన్ని విఫలమయ్యాయి. సామాన్య భక్తులతో పాటు ప్రముఖులు కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఆలయమంతా ఎక్కడపడితే అక్కడ క్యూ లైన్లు ఏర్పాటు చేయడం... అవగాహన లేకపోవడం, నాయకులు, పోలీసుల జోక్యం ఎక్కువ కావడంతో దర్శనాలు గందరగోళంగా మారాయి. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తామని చెప్పిన అధికారులు, ధర్మకర్తల మండలి మాటలు గాలికి కొట్టుకు పోయాయి. పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రత్యేకంగా క్యూలు నిర్మిస్తున్నామని చెప్పిన మాటలు వృధా అయిపోయాయి.మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున రెండు గంటల నుంచి భక్తుల దర్శనాలు ప్రారంభమయ్యాయి. అయితే భక్తులకు కష్టాలు కూడా అప్పటి నుంచే మొదలయ్యాయి. గతంతో పోల్చితే భక్తుల రద్దీ పెద్దగా కనిపించలేదు. అయినా నాయకులు, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో భక్తులు అనేక అవస్థలు పడాల్సి వచ్చింది. స్వామి అమ్మవార్ల వద్ద మహా లఘు దర్శనం ఏర్పాటు చేశారు. అయితే ప్రముఖుల పేరుతో తమకు కావలసిన వారిని అంతరాలయం వరకు తీసుకెళ్లి ప్రత్యేక దర్శనాలు చేయించడంలో అటు నాయకులు... ఇటు పోలీసులు నిబంధనలు తుంగలో తొక్కారు. దీంతో స్వామి దర్శనం కాక భక్తులు అసంతృప్తికి గురయ్యారు. తమకు కావలసిన వారిని ప్రముఖుల పేరుతో అంతరాలయం వరకు తీసుకెళ్లి హారతులు ఇప్పించుకున్నారు. దీంతో క్యూ లైన్ లోని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాకుండా స్వామివారి దర్శనం అయిన తర్వాత అభిషేక సంకల్పం చేసే ప్రాంతం వద్ద ఏర్పాటు చేస్తున్న క్యూలైన్ నుంచి కొందరు దళారులు అమ్మవారి సన్నిధికి భక్తులను తీసుకురావడం జరిగింది. అమ్మవారి సన్నిధికి వెళ్లడానికి మెట్లు దిగే క్రమంలో కొందరు తూలి పడిపోవడం, తోపులాట జరగడం అరుపులు కేకలు వేసుకోవడం జరిగాయి. తీరా అమ్మవారిని దర్శించుకోకుండానే పోలీసులు వారిని నెట్టి వేయడంతో భక్తులు మనస్తాపానికి గురయ్యారు. మహా లఘు దర్శనం అందరికీ అమలు చేసి ఉంటే ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేది. నాయకులతో పాటు పోలీసులు, కొందరు ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గుంపులు గుంపులుగా దర్శన ప్రత్యేక దర్శనాలకు తీసుకురావడం అంతరాలయం వరకు వెళ్లడం జరిగింది. ప్రతి మహా శివరాత్రికి మధ్యాహ్నం వరకు సుమారు 70 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేవారు. అయితే ఈసారి ఆ సంఖ్య 50వేలకు కూడా చేరువ కాలేదని సమాచారం. అయినా భక్తులు అవస్థలు పడాల్సి వచ్చింది. భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఈవో నాగేశ్వరరావు దృష్టికి కొందరు తీసుకెళ్ళినా ఆయన చేసేది లేక మౌనం వహించడం గమనార్హం.

ఆపద్భందు .. సీఎం సహాయనిధి

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ నగిరి నియోజకవర్గంలోని ప్రమాదాలతోను, ఆరోగ్య పరిస్థితుల కారణంగానో బాధింపబడిన కుటుంబాలకు ఆపద్బందులా సీఎం సహాయనిధి నిలుస్తోందని, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శుక్రవారం తన నివాస కార్యాలయం వద్ద 7 మందికి రూ.39 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణ, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రకృతి విపత్తుల్లోను, ప్రమాదాల్లోను కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన వారికి, ఆరోగ్య రీత్యా స్థాయికి మించి ఖర్చుచేసి ఇబ్బందులు పడేవారికి సీఎం సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నియోజకవర్గంలో పలువురికి అండగా నిలబడుతూ సీఎం సహాయనిధి అందించడం జరిగిందన్నారు. పుట్టుకతో లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రుద్రాంక్షి రూ. 22 లక్షల మేర సీఎం సహాయనిధి అందిస్తున్నామని చిన్నారి తండ్రి వైద్యుడైనా ఆయనకే సాధ్యంకాని పరిస్థితిలో ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. విజయపురం మండలం మాధవరంలో విద్యుత్షాక్తో మృతి చెందిన ఆశీర్వాదం కుటుంబానికి రూ.5 లక్షలు, విజయపురంలో చెరువులోపడి చనిపోయిన టి.కుమార్ కుటుంబానికి రూ.3 లక్షల మేర సీఎం సహాయనిధి అందిస్తున్నామని ఇలా 7 గురికి రూ.39లక్షల మేర ఆర్థిక సాయం అందుతోందన్నారు.

మహిళల అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యం : విసి ఆచార్య దేవూరు భారతి

విశాలాంధ్ర - తిరుపతి : ఏ దేశంలో అయినా మహిళల అక్షరాస్యతతోనే ఆ దేశ అభివృద్ధి సాధ్యమని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య దేవూరు భారతి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యా లయం మహిళా అధ్యయన కేంద్రం, విభాగం, సెంటర్ ఫర్ విమెన్ సేఫ్టీ, అమెరికన్ తెలుగు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్సిటీ సావేరి సెమినార్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

శివనామ స్మరణతో మోగిన శివక్షేత్రం

విశాలాంధ్ర-చౌడేపల్లి: పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం అభీష్టద మృత్యుంజయేశ్వరు ని ఆలయంలో బ్రహ్మ ముహూర్తంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం అయ్యాయి. ముందుగా కొలను నుంచి ఆనవాయితీ ప్రకారం బిందెతీర్థంతో అభీష్టద మృత్యుంజయునికి అభిషేకం నిర్వహించారు ఆయనకు తొలిపూజ జరగడంతో దర్శనానికి భక్తులను అనుమతించారు అభిషేక మండ పాలలో అభిషేకాలు ప్రారంభం అయ్యాయి.శివక్షేత్రాలు శివనామ స్మరణతో ప్రతిధ్వనించింది. తెల్లవారుజామున భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.రాత్రివేళలో జాగరణ కొరకు అన్నిఏర్పాట్లు చేశారు. వీరప్పల్లి గ్రామాన వెలసినయోగ నందేశ్వర ఆలయమునందు ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు అన్నదానాలు నిర్వహించారు. నారాయణరాజు జ్ఞాపకార్థంగా ప్రతి శివరాత్రికి అత్యంత వైభవంగా తనయుడు భాస్కర్ రాజు హారిక దంపతులచే తొలి పూజ అందుకుంటున్న యోగ నందీశ్వరుడు ఈ కార్యక్రమానికి వీరపల్లి గ్రామస్తులు అందరూ పాల్గొని శివరాత్రి రోజున ఆలయం వద్ద అందరూ రాత్రిపూట అక్కడే ఉండడం ఆనవాయితీగా వస్తున్నది.

టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యం-బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం గాండ్ల, తెలికుల రాష్ట్ర సాధికారిక సమితి సభ్యులు కన్నావరం హరిబాబు ఆధ్వర్యంలో బొజ్జల బృందమ్మ, ఆమె కోడలు బొజ్జల రిషితారెడ్డికి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ... శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. రాబోవు ఎలక్షన్లో తన కుమారుడు బొజ్జల సుధీర్ బాబుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో భాగంగా పేటుపాకం ఆర్ముగం పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి పై మాజీమంత్రి అమరనాథ్ రెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. నిన్న పలమనేరులో హాస్పిటల్ ప్రారంభించిన సందర్భంలో మంత్రి ఎంతసేపు వారు చేయాల్సిన కార్యక్రమం కంటే ఎక్కువ సమయం నా భజనకే సమయం కేటాయించినట్టు ఉన్నారు.నేనేదో పార్టీ మారానని... ఎవరికో ద్రోహం చేసినానని మాట్లాడారు..నేను శాసనసభ్యుని గానే టిడిపి నుంచి వైసీపీ కి పోవడం వాస్తవం. శాసనసభ్యుడు గానే అక్కడి నుంచి ఇక్కడికి వచ్చింది వాస్తవమన్నారు.మంత్రి పార్టీ ఫిరాయింపు గురించి మాట్లాడారు.అసలు తమరు మొదట ఉన్నది జనతా పార్టీలో అక్కడ కంటిన్యూగా ఓడిపోతా ఉంటే కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాంగ్రెస్ శాసనసభ్యులయ్యారు మంత్రి అయ్యారు. కాంగ్రెస్ ఉంటే కూడా వైసీపీలో మీరెందుకు ఉన్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు .ఎంతసేపు జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లడతారు..జగన్ తండ్రి కాంగ్రెస్ లో ఉండేవారు. జగన్ రెడ్డి అందుకు కాంగ్రెస్ ను వదిలి వైసిపిని ఎందుకు పెట్టారో దానికైనా మీరు సమాధానం చెప్పాలన్నారు.తమరెన్ని సార్లు అయ్యారో నేను అన్ని సార్లు ఎమ్మెల్యేగా గెలవటం జరిగిందని.ఈయనేదో నన్ను శాసనసభ్యున్ని చేసినట్టు, నా రాజకీయ ఎదుగుదలకు ఈయన పునాది వేసినట్టు మాట్లాడడం అర్థం కాని విషయమన్నారు.ఇక స్థాయి గురించి మాట్లాడుతున్నారు.స్థాయి అంటే ఏ స్థాయో కావాలో తమరే చెప్పాలనీ మీరు మంత్రి అయ్యారు. నేను మంత్రిని అయ్య..ఇక ఏ స్థాయి కావాలా అని అడుగుతున్నారు.స్థాయి గురించి మాట్లాడాలంటే ఏం స్థాయి కావాలో తమరే చెప్పాలనీ దాని గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడాల్సి వస్తుందన్నారు .నేను చేసే వ్యాపారాలన్నీ లీగల్ వ్యాపారాలే... తమరు చేసే వ్యాపారాల గురించి పుంగనూరు బైపాస్ ను తట్టి అడిగితే తెలుస్తుందనీ ఎపిఐఐసి కి ఇచ్చిన భూములు ఎవరివో తెలుసుకొని మాట్లాడితే మంచిదిదన్నారు.అభివృద్ధి తమరెంత చేసారో...పుంగనూరు వెళ్లి చుస్తే అర్థం అవుతుందనీ ఫోనులో మీరు ఎంత బిజీ చేశారో మేమెంత అభివృద్ధి చేశాము వెళ్లి అడిగితే తెలుస్తుంది....గురువింద సామెత గుర్తు తెచ్చుకోవాలనీ సూచించారు .మీ నాయకుడు ఒక చెత్త నాయకుడి అని తెలిసి ఆనాడు ఆ పార్టీ నుంచి బయటకు రావడం జరిగిందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి. విజయబాబు మాట్లడుతూ..మీ బాగోతం 5 రోజులే.రాబోయే ఎన్నికల్లో ముగ్గురు ఓడిపోతా ఉన్నారు.పలమనేరు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బాలాజీ నాయుడు విమర్శించారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

ప్రజలు వైయస్సార్ పార్టీకి అండగా నిలవాలి: మంత్రిపెద్దిరెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: జిల్లా పరిషత్ నిధులు రెండు కోట్ల 35 లక్షలతో పట్టణంలో ట్రావెల్స్ బంగ్లా లోపల నిర్మితమైన జడ్పీ గెస్ట్ హౌస్ ను శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రారంభించడం జరిగింది అదేవిధంగా ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మండలంలోని 146 మంది రైతు లబ్ధిదారులకు 185 ఎకరాలు భూమిని పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఎంత మంచి జరిగింది టిడిపి హయంలో ఎంత మంచి జరిగింది అనేది ప్రజలు ఆలోచించాలన్నారు పేద పిల్లల చదువులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సీఎం సి వై ఎస్ జగన్ చర్యలు సార్ చెప్పండి ఒక రూపాయి లంచం తీసుకోకుండా ఒక రికమండేషన్ లేకుండా పథకాలు అమలు చేస్తున్నామన్నారు చంద్రబాబు వస్తే వాలంటీర్ వ్యవస్థ తీసేయడంతో పాటు సచివాలయాలు జన్మభూమి కార్యాలయాలుగా మార్చడం జరుగుతుందన్నారు చంద్రబాబు అవసరం కోసం ఎన్ని అబద్ధాలు అయినా చెప్తారని ప్రజలు తెలుసుకోవాలన్నారు. మహిళా రుణమాఫీ రైతు రుణమాఫీ అని చంద్రబాబు అధికారంలోకి రాగానే మోసం చేయ డం జరిగిందన్నారు వాటర్ గ్రిడ్ ద్వారా మన ప్రాంతానికి నీరు అందించేందుకు చర్యలు తీసుకున్న గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు మన ప్రాంతంలో డాం నిర్మాణంకు శ్రీకారం చుట్టడం జరిగిందని పెప్పర్ మోసం ఎలక్ట్రిక్ బస్సు తయారీ కంపెనీకి ఇప్పటికే భూసేకరణ పూర్తి కావడం జరిగిందని కంపెనీ ప్రారంభమైతే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఈ నెలలో అనేక పార్టీలు దొంగ హామీలతో మన ఇంటికి రావడం జరుగుతుందన్నారు మన పాలనకు వారి పాలనకు తేడా గమనించి ఓటు వేయాలని ప్రజలు వేడుకుంటున్నాను అన్నారు అదేవిధంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మన పట్టణం నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చెందినది అని అందులో చూస్తున్నారన్నారు ఇలాంటి పాలన మళ్లీ కావాలంటే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో సారి అధికారంలోకి రావాలన్నారు మంచి జరిగింటే నాకు ఓటు వేయండి అని సీఎం శ్రీవై జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా చెప్తున్నారన్నారు కృషితో బైపాస్ రోడ్డు పూర్తి కావడం జరిగిందని ప్రతి గ్రామానికి తారు రోడ్డు సిమెంట్ రోడ్లు వేశామన్నారు మన ప్రాంతంలో తాగునీరు సాగునీరు అందించడం కోసం అన్ని చర్యలు చేపట్టామన్నారు మిథున్ రెడ్డి అడగాలి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన ప్రాంతంలో మూడు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు అన్నారు హంద్రీనీవా కాలువలను వెడల్పు చేసే పనులు ప్రారంభించామన్నారు మన ప్రాంతంలో సోలార్ పవర్ ఏర్పాటు చేసాం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రారంభమైతే మన ప్రాంతంలో అనేకమందికి ఉపాధి లభిస్తుందన్నారు భూమి విలువ పెరగడంతో పాటు అనేక చిన్న చిన్న ఫ్యాక్టరీలు కూడా వస్తాయన్నారు ఈ ప్రాంతం అంత పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడం జరిగిందని పుంగనూరు నియోజకవర్గంలో 6 మండలాలకు సంబంధించిన 864 మంది రైతులకు 1100 ఒక్క ఎకరాల భూమికి పట్టాలు అందించామన్నారు రానున్న ఎన్నికల్లో వైసీపీని బాజీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ హలీం భాష రాష్ట్ర జానపద కళలు చైర్మన్ కొండవీటి నాగభూషణం పీకే ఏం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ మాజీ మండల్ కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ చేతులమీదుగా
శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ బ్లాక్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో ఉన్న హరిణి హాస్టల్ బ్లాకులో అదనంగా నిర్మించిన భవనాన్ని శుక్రవారం టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి ప్రారంభించారు. మందుగా అర్చకులు నూతన భవనం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన భవనం ప్రాంగణంలో చైర్మన్, జేఈవో వీరబ్రహ్మం కలిసి మొక్కలు నాటారు. హాస్టల్ భవనం లోని గదుల్లో విద్యార్థినులకు కల్పించిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రూ. 14 కోట్ల వ్యయంతో నాలుగు ఫ్లోర్లతో నూతన భవనం నిర్మించినట్టు తెలిపారు. దీంతో మొత్తం 112 గదుల్లో 672 మంది విద్యార్థినులకు అదనంగా బస కల్పించే వెసులుబాటు కలిగిందని చెప్పారు. ఇందులో 5 స్టడీ రూమ్‌లు, రిక్రియేషన్ హాలు, 105 స్నానపు గదులు, 105 మరుగుదొడ్లు ఉన్నాయన్నారు. కళాశాలలో మొత్తం 2800 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారని, నూతన భవనం నిర్మాణంతో మొత్తం 1850 మందికి హాస్టల్ వసతి సమకూరిందని చెప్పారు. టీటీడీ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు జ్ఞానసముపార్జన కోసం ఇతర పుస్తకాలను కూడా చదవాలన్నారు. ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని చెప్పారు. పుస్తక పఠనం ద్వారానే తనకు విషయ పరిజ్ఞానం పెరిగిందన్నారు. విద్యార్థి దశలో సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే జీవితకాలం సౌకర్యవంతంగా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, సీపీఆర్వో డా.టి.రవి, ఇఇ ప్రసాద్, డీఈవో డా. ఎం.భాస్కర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్యానారామంలోని శ్రీ బృహదీశ్వరాలయ కుంభాభిషేకం

- పాల్గొన్న టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆవరణంలో గల ధ్యానారా మంలోని శ్రీ బృహదీశ్వర స్వామి ఆల య కలశస్థాపన, కుంభాభిషేకం శుక్రవారం వైభవంగా జరిగింది. శ్రీవాణి ట్రస్టు నిధులతో టీటీడీ ఈ ఆలయాన్ని నిర్మించింది. కుంభా భిషేక కార్యక్రమంలో భాగంగా మొదటగా దైవానుజ్ఞ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగ వ్యారాధన చేపట్టారు. ఆ తర్వాత రుత్విక్ వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణం, వాస్తు హెూమం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాధివాసం, జలాధివాసం, ధాన్యాధివాసం, శయ్యాధి వాసం, నవరత్న, ధాతున్యాసాలు చేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహెూమం, మూల మంత్ర హెూమాలు, కళాహెూమాలు, శాంతి హెూమాలు నిర్వ హించారు. ఆ తర్వాత మహా పూర్ణా హుతి, కుంభాభిషేకం సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, వేద విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, సీఏఓ శేష శైలేంద్ర, వేద వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువ పందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభమైంది. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ కపిలేశ్వరస్వామివారిని, శ్రీకామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. వేడుకగా భోగితేరు ఊరేగింపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహిం చారు. ఆత్మ రథికుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథం తో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఆ తరువాత ఉదయం 10 నుండి 11 గంటల వరకు అర్చ కులు స్నపనతిరుమంజ నం నిర్వహిం చారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామా క్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభి షేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు. మార్చి 9న శివపార్వ తుల కల్యాణంశ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన శనివారం శివపార్వ తుల కల్యాణమ హెూత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వర కు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) అప్పటికప్పుడు రూ. 250/- చెల్లించి టికెట్ కొను గోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసా దం బహు మానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లురవికుమార్, బాలకృష్ణ, విశేషంగాభక్తులు పాల్గొన్నారు.

సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామికి టీటీడీ పట్టువస్త్రాలు

విశాలాంధ్ర - తిరుపతి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రమైన సురుటుపల్లిలోని శ్రీ పల్లికొం డేశ్వర స్వామి వారికి టీటీడీ తరఫున శుక్రవారం పట్టు వస్త్రా లు సమర్పించారు. శ్రీవారి ఆలయ పారు పత్తేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి, వేదపారా యణ దారులు పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్లారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయానికి టీటీడీ తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, ఆలయ పాలకమండలి చైర్మన్ బాలాజిరెడ్డి, ఈవో శరవణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

- ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. అంతకుముందు ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరు మంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.45 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. ముందుగా కంకణ బట్టార్ శ్రీ శేషాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవ చనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖ నిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచ సూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడు కలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకొం టారో వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు. సాయంత్రం 6 నుండి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, వెంకటస్వామి, ఆలయ అర్చకులు బాలాజి రంగచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల విశేషాలు వివరించిన అధికారులు: ఆలయంలోని పోటులో వంశీస్వామి, భానుస్వామి ఆధ్వర్యంలో రోజుకు 10 నుండి 15 వేల మంది భక్తులకు పది రకాల ప్రసాదాలు తయారుచేసి పంపిణీ చేశారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి పర్వదినాలలో 20 వేల నుండి 25 వేల మందికి ప్రసాదాలు అందించారు. ప్రజాసంబంధాల విభాగం ఆధ్వర్యంలో మీడియా సెంటర్ ఏర్పాటుచేసి బ్రహ్మోత్సవాల విశేషాలను మీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు అందజేశారు. రోజుకు 100 మంది చొప్పున శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారని అధికారులు తెలిపారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా వైద్య విభాగం ఆధ్వర్యంలో 1100 మందికి, ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 1600 మందికి వైద్యసేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తొమ్మిది రోజులకు గాను 10 టన్నుల పుష్పాలు వినియోగించారు. 50 మంది సిబ్బంది నిరంతరాయంగా సేవలందించారు. స్నపన తిరుమంజనం, వసంతోత్సవం లాంటి ప్రత్యేక సందర్భాల్లో బెంగళూరు, చెన్నై నుంచి వివిధ రకాల పుష్పాలతో రూపొందించిన మాలలు తెప్పించారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ప్రతి రోజూ 75 మంది పారిశుద్ధ్య కార్మికులతో ఆలయం, పోటు, ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి ప్రత్యేక దినాలలో 25 మంది అదనపు సిబ్బంది సేవలందించారు.